www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 31 మే 2024

5

తిరుపతి





తిరుపతి సిఐటీయు కార్యాలయంలో...

'చంద్రబాబు అనంత భావజాలికుడు' పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - తిరుపతి సిటి

చంద్రబాబు అనంత ఆలోచనలు రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నాయనని రాష్ట్ర రేరా మాజీ అధ్యక్షులు డాక్టర్ వెలమాటి రామనాథ్ చెప్పారు. గురువారం తిరుపతి సింధూరి పార్క్ హోటల్లో జరిగిన 'చంద్రబాబు అనంత భావ జాలికుడు' పుస్తక ఆవిష్కరణ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా పరిపుష్టి చేయాలన్న ఉద్దేశ్యంతో చంద్రబాబు విజన్ 2047 కు రూపకల్పన చేశారని చెప్పారు. ఆయన పాలనలో రాష్ట్రం పురోగమనం చెందిందని చెప్పారు. దీనివల్ల తలసరి ఆదాయం పెరిగి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు అయ్యాయని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ బి సుధాకర్ రెడ్డి పుస్తకంలోని ప్రధాన అంశాలను సమీక్షించారు. చంద్రబాబు నిరంతరం అద్భుత ఆలోచనలు చేయడాన్ని రచయిత చక్కగా వివరించారని అన్నారు. చంద్రబాబు శమంతక మణి లాగా నిత్యం సంపద సష్టిస్తారని చెప్పారు. చంద్రబాబు అద్భుత భావజాలం సమాజానికి అందించాలన్న ఉద్దేశ్యంతో పుస్తకం రచించానని శాఖమూరు శ్రీనివాస ప్రసాద్ చెప్పారు. చంద్రబాబు కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, దార్శనికుడు, కార్య నిర్వాహకుడు, సామాజిక చైతన్య వేత్త అన్నారు. బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి జి.భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం అవినీతి అక్రమాలకు నిలయంగా మారిందని అవేదన వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ఎం సుగుణమ్మ మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం, ప్రజలు, ప్రైవేట్ భాగస్వామ్యంతో సమగ్ర అభివద్ధి సాధించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నారని చెప్పారు. టిడిపి తిరుపతి పార్లమెంటు అధ్యక్షుడు నరసింహ యాదవ్ మాట్లాడుతూ చంద్రబాబు చేసే ప్రతి పనిలోనూ విస్తత ప్రజా ప్రయోజనాలు దాగి ఉంటాయని చెప్పారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి సూరా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు విద్యార్థి దశ నుంచి విస్తత ఆలోచనలు కలిగి సమాజ అభివద్ధికి కషి చేస్తుంటారని వివరించారు. ప్రముఖ పారిశ్రామిక వేత్త వెంకయ్య అతిథులను సన్మానించారు.



మూగ 'ఘోష'

'పాడె'క్కిన పశు'బీమా'

పాతవి ఇవ్వరు.. కొత్తవి చేయరు..

ఏడాదిగా సాగని బీమా కలాపాలు

పేరుకే 'వైఎస్ఆర్ పశు నష్టపరిహార పథకం'



శ్రీకాళహస్తి రూరల్ అమ్మచెరువులో మూడు రోజుల క్రితం మృతిచెందిన పాడె ఆవు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

ఓ వైపు పకృతి విపత్తులు.. ఇంకో వైపు గిట్టుబాటు కాని వ్యవసాయం.. వీటన్నింటికీ ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది పాడి పరిశ్రమే. పాడిపరిశ్రమే ఆదుకోకుంటే అన్నదాతలు పొట్ట కూటి కోసం వలస కూలీలుగా మారాల్సి వచ్చేదేమో. ఈ నేపథ్యంలో ఏటికేడు జిల్లాలో పాడిపై ఆధారపడిన కుటుంబాల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. గత ప్రభుత్వంలో పశువులు ఏదైనా ప్రమాదంలో మతి చెందితే పాడి పశువుల బీమా పథకం ద్వారా రైతులకు రూ.30 వేలు నష్టపరిహారం అందేది. అయితే వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పథకానికి వైఎస్సార్ పశు నష్టపరిహార పథకం అని పేరు పెట్టింది. పథకం పేరైతే మార్చారే కానీ పాడి రైతులకు పరిహారం అందించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. కొత్త పథకాన్ని ముందుకు తేవడంతో పాత బీమా క్లెయిమ్‌లకు పరిహారం ఇవ్వడం లేదు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో కొత్త వాటికీ బ్రేకులు పడ్డాయి. దీంతో ప్రమాదవశాత్తు మృతి చెందిన పశువులకు, మూగ జీవాలకు బీమా అందని పరిస్థితి నెలకొంది. గత ఏడాది కాలంగా ఈ పరిస్థితి కొనసాగుతుండటంతో జిల్లాలోని పాడి రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తిరుపతి జిల్లా వ్యాప్తంగా 67,406 బర్రెలు, 86,591 ఆవులు, 16,905 గొర్రెలు, 7,020 మేకలు ఉన్నాయి. వీటిలో గతేడాది అక్టోబర్ నాటికి 2125 మంది రైతులకు ఉచిత బీమా పథకం కింద రూ.5.75 కోట్లు పరిహారం అందజేయాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు 195 మంది రైతులకు పూర్తి స్థాయిలో పరిహారమందించారని లెక్కలు చెబుతున్నాయి. గతేడాది అక్టోబర్ నుంచి ఇప్పటి వరకు పిడుగుపాటుకు, పాము కరిచి, వ్యాధుల బారినపడి ఎన్నో మూగజీవాలు మృతి చెందాయి. వీటిలో అధిక భాగం బీమా చేసి ఉన్నారు. అయితే పరిహారం కోసం అధికారులు బీమా క్లయిములు పంపారే కానీ ఇప్పటి వరకు నయా పైసా అందని పరిస్థితి ఉంది. కానీ అధికారులు మాత్రం కేవలం 20 మంది పాడి రైతులకు రూ.60 లక్షల బకాయి మాత్రమే ఉన్నట్లు బుకాయిస్తుండటం గమనార్హం. పైగా ఆ మొత్తం సీఎఫ్ఎంఎస్ ఖాతాల్లో భద్రంగా ఉన్నాయనీ, త్వరలోనే రైతులకు చెల్లిస్తామంటూ వల్లెవేస్తూ వస్తున్నారు.

పాతవి ఇవ్వరు..కొత్తవి చేయరు

పాడి రైతులను ఆదుకునేందుకు పాలక ప్రభుత్వాలు పశు బీమా పథకాన్ని అమలు చేస్తున్నారు. గతంలో ఈ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పాడి రైతులకు నష్టపరిహారం అందేది. ఈ పథకంలో ప్రతి పాడి రైతు పశువుకు బీమా కోసం ప్రీమియం చెల్లించాలి. ప్రీమియం చెల్లించి పశువు ప్రమాదం లేదా సహజమరణం ద్వారా మతి చెందితే రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించేది. ఈ పథకం కింద పశువు చనిపోయిన 15 రోజుల్లోగా రైతుకు నష్టపరిహారం ఇవ్వాలి. అయితే పశువు చనిపోయిన రెండు నుంచి మూడు నెలల్లో రైతులకు నష్టపరిహారం అందుతూ వచ్చేది. అయితే వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత 2022లో ఈ పథకాన్ని మార్చి వైఎస్సార్ పశు నష్ట పరిహార పథకం పేరుతో జీవో నెం.3 తెచ్చారు. కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యం లేకుండా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే బీమాను చెల్లిస్తుంది. రైతులు ఎటువంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ పథకం ప్రారంభమైన కొత్తలో తమ ప్రభుత్వం రైతులకు కొండంత అండగా నిలిచిందని ప్రభుత్వం గొప్పలు పోయింది. అయితే తర్వాత ఈ పథకాన్ని అటకెక్కించిందని రైతులు ఆరోపిస్తున్నారు. దాదాపు ఆర్నెళ్లుగా ఈ పథకం ఆగిపోయినట్లు రైతులు చెబుతున్నారు. కొత్తగా అమల్లోకి వస్తున్న వైఎస్సార్ పశు బీమా పథకం కింద చెల్లించే మొత్తం ప్రీమియంలో 80 శాతాన్ని ప్రభుత్వమే భరిస్తుంది. 20 శాతం మాత్రమే సన్న, చిన్నకారు రైతులు భరించాల్సి ఉంటుంది. నాటు ఆవులు, గేదెలకు రూ.15 వేలు, మేలు జాతి గేదెలు, ఆవులకు రూ.30 వేల చొప్పున, సన్న జీవాలకు ఒక్కో దానికి రూ.6 వేలు చొప్పున పరిహారం ఇస్తారు.

> తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి రూరల్ అమ్మచెరువులో పశువులు చనిపోయి ప్రభుత్వం ఇచ్చే సాయం కోసం ఎదురుచూడటమే తప్ప, పట్టించుకునే దిక్కు లేకుండా పోయింది.. తాజాగా ఆ ఊళ్లోనే ఓ పాడి రైతు ఆవు చనిపోయింది.. 'ఈని' వారం రోజులే అయ్యింది.. ఉన్నపళంగా మృత్యువాత పడింది. సచివాలయ సిబ్బందికి ఫోన్ చేయగా వచ్చారు.. ఫొటో తీసుకున్నారు. వెళ్లారు.. నష్టపరిహారం ఇస్తారా? అని అడగ్గా అది మా చేతుల్లో లేదు.. అని ఎంచక్కా వెళ్లిపోయారు. అదే గ్రామంలో ఈ ఐదారు నెలల్లోనే ఓ రైతుకు చెందిన మూడు ఆవులు వడగళ్ల వానకు చనిపోయాయి. మరో రైతు ఆవు మృత్యువాత పడింది. వీరంతా బీమా చేశారు. అయినా నష్టపరిహారం నిల్.. ఆ ఊళ్లోనే కాదు.. జిల్లావ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. పేరుకే 'వైఎస్సార్ పశు నష్టపరిహార పథకం'

ఏడాదిలో ఒక రైతుకు గరిష్టంగా ఐదు పశువులకు మాత్రమే బీమా వర్తిస్తుంది. గతంలో ఏదైనా విపత్తు బారినపడి చనిపోతే ఒక్కో కుటుంబం పరిధిలో 20 సన్నజీవాలకు రూ.1.20 లక్షలకు మించకుండా పరిహారం చెల్లించేవారు. ఇప్పుడు దాన్ని 50 జీవాలకు గరిష్టంగా రూ.3. లక్షల వరకు పరిహారం పొందేలా విస్తరిస్తున్నారు. గతంలో మూడు అంతకంటే ఎక్కువ సంఖ్యలో మరణిస్తేనే సన్నజీవాలకు పరిహారం ఇచ్చేవారు. ఇక నుంచి ఒక్క జీవి మరణించినా పరిహారం అందిస్తాం, అంతేకాదు తొలిసారి ఎద్దులు, దున్నపోతులతో పాటు కరువు బారిన పడిన పశువులకు కూడా బీమా వర్తింప చేయనున్నారు. దేశీయ ఆవులు, గేదెలకు ఒక్కోదానికి ప్రభుత్వం రూ.924 ప్రీమియం భరిస్తుండగా, లబ్ధిదారులు రూ.231, ఎద్దులు, దున్నపోతులకు లబ్ధిదారులు రూ.116, మేకలు, గొర్రెలకు ప్రభుత్వం ఒక్కోదానికి రూ.185 భరిస్తుండగా, లబ్ధిదారులు రూ.46 చెల్లించాల్సి ఉంటుంది.

ఐక్య పోరాటాల రథసారథి 'సీఐటీయూ'

జిల్లావ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఐక్యపోరాటాల రథసారథి సిఐటియు అని, ఉద్యోగ కార్మిక ఉపాధ్యాయులకు అండగా, వారి సమస్యల పరిష్కార దిక్సూచిగా ఉద్యమాలు నిర్వహిస్తుందని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.బాలసుబ్రమణ్యం, కందారపు మురళి ఉద్ఘాటించారు. 54 ఏళ్ల కిందట 1970లో సిఐటియు ఏర్పడిందని, అప్పటినుంచి నేటివరకూ కార్మికుల పక్షాన రాజీలేని పోరాటాలు నడుపుతోందన్నారు. తిరుపతి సిఐటియు కార్యాలయంలో సీనియర్ నాయకులు చల్లా వెంకటయ్య జెండాను ఆవిష్కరించారు. కందారపు మురళి మాట్లాడుతూ జ్యోతిబసు, పుచ్చలపల్లి సుందరయ్య, బిటి రణదీవె, ఎంకె పాంథే లాంటి పోరాట యోధులు సిఐటియుకు నాయకత్వం వహించారన్నారు. జిల్లాలో తిరుమల తిరుపతి దేవస్థానంలో సిఐటియు నిర్వహించిన పోరాటాలు అపూర్వమైనవని గుర్తు చేశారు. దేశంలో మతోన్మాద శక్తులను ఎదుర్కొంటామన్నారు. రాష్ట్రంలో బిజెపి లాంటి ప్రమాదకరమైన మతోన్మాద పార్టీకి వైసిపి, టిడిపి, జనసేన లాంటి పార్టీలు అండగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు వందవాసి నాగరాజు, ఆర్ లక్ష్మి, టి సుబ్రమణ్యం, రామకష్ణ, మాధవ్, వేణు, బాలాజీ, అక్బర్, తంజావూరు మురళి, ఆనంద్, అశోక్, ప్రసూన, మోహన్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

రుయా ఆస్పత్రిలో

ఔట్‌సోర్సింగ్ పర్మినెంట్ కార్మికుల ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. సిఐటియు తిరుపతి నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాధవక్రిష్ణ, కె.వేణుగోపాల్ మాట్లాడుతూ రుయాలో కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, పర్మినెంట్ కార్మికులు చాలా తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. పి.మునిరాజా, నరసింహులు, జి.మునిచంద్ర, మధు, ధనలక్ష్మి, కాంచన పాల్గొన్నారు.

పుత్తూరులో... సిఐటియు జిల్లా అధ్యక్షులు బాలసుబ్రమణ్యం అంబేద్కర్ సర్కిల్ వద్ద ఉన్నటువంటి ఆటోస్టాండ్‌లో సిఐటియు జెండా ఎగురవేశారు. జిల్లా కార్యదర్శి ఆర్.వెంకటేష్, పురుషోత్తం, ప్రవీణ్‌కుమార్; సుధాకర్, రామలింగం, రమేష్, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

శ్రీకాళహస్తిలో... కార్మికుల ఐక్య పోరాటాల రథసారథి సిఐటియు అని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య అన్నారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆ సంఘం 54వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మిక జెండాను ఆవిష్కరించి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. పుల్లయ్య మాట్లాడుతూ మోడీ పాలనలో కార్మిక హక్కులపై దాడి పెరిగిందనీ, 44 కేంద్ర కార్మిక చట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్ లను అమల్లోకి తెచ్చిందంటూ మండిపడ్డారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య, గంధం మణి, కుమార్, అన్వర్ బాషా, వెంకటేష్, రాజా, గురునాధం తదితరులు పాల్గొన్నారు.

గూడూరు టౌన్‌లో...

సిఐటియు సీనియర్ నాయకులు టి.వెంకట రామిరెడ్డి ఆవిష్కరించారు. 1974లో 22 రోజుల పాటు 101 సంఘాల ఐక్యలతో రైల్వే సమ్మె జరిగిందన్నారు. నాయకులు జోగి శివకుమార్, పామంజి మణి, బివి రమణయ్య, ఎస్.సురేష్, పుట్టా శంకరయ్య, అడపాల ప్రసాద్, గుర్రం రమణయ్య, బి.నారాయణ, సుబ్బయ్య, బి.చంద్రయ్య పాల్గొన్నారు. వెంకటగిరిలో వడ్డిపల్లి చెంగయ్య ఆధ్వర్యంలో జెండావిష్కరణ జరిగింది.



సూళ్లూరుపేట ఘటన దారుణం : గజ్జల లక్ష్మి

ప్రజాశక్తి - సూళ్లూరుపేట



స్నేహితుడిని కట్టేసి, యువతిపై అత్యాచారం ఘటనపై మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి సీరియస్ అయ్యారు. జిల్లా ఎస్‌పికి ఫోన్ చేసిన ఆమె నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు చేపట్టాలని, వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్‌తో మాట్లాడుతూ యువతికి ప్రభుత్వ వసతి సదుపాయం కల్పించి, కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు.

నెల్లూరు జిల్లాకు చెందిన యువతీ యువకులు స్థానిక ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ సహజీవనం సాగిస్తున్నారు. యువకునికి ఎడుమలై, బాలాజీ స్నేహితులు ఉన్నారు. మద్యం సేవించిన స్నేహితుడు ఏడుమలై యువతి పుట్టినరోజుకు కొరిడి శివాలయానికి వెళ్దామని నమ్మబలికారు. యువతి రాకతో పులికాట్ తీరం వైపు బయలుదేరిన స్నేహితులు దామరాయ వద్దకు వెళ్ళగానే స్నేహితుడిని చొక్కాతో కట్టేశారు. బాలాజీ కాపలా ఉండగా యువతి(20)ని బెదిరించి అత్యాచారం చేసిన ఏడుమలై. కామాంధులకి కఠిన శిక్షలు పడేలా చర్యలు చేపట్టాలని తిరుపతి జిల్లా ఎస్పీని కోరారు.

కౌంటింగ్ ఏర్పాట్లు పక్కాగా చేయండి

ప్రజాశక్తి -తిరుపతి టౌన్



పోల్డ్ ఈవిఎంలు భద్రపరచిన శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ కళాశాల స్ట్రాంగ్ రూం భద్రత ఏర్పాట్లను, కౌంటింగ్ ఏర్పాట్లను తిరుపతి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. కౌంటింగ్ ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు. గురువారం మధ్యాహ్నం సదరు స్ట్రాంగ్ రూంల భద్రత ఏర్పాట్లను పరిశీలించి, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ కేంద్రాలను, తిరుపతి పార్లమెంటరీ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాలకు, 23- తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన కౌంటింగ్ ఏర్పాట్లను, మెష్, బ్యారికేడింగ్ సీటింగ్, ఇంటర్నెట్ ఏర్పాటు తదితర అంశాలపై పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఏర్పాట్లు పక్కాగా ఉండాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. పవర్ సప్లై నిరంతరంగా ఉండేలా జనరేటర్ తగు సామర్థ్యం ఉండేలా ఏర్పాటు ఉండాలని పలు సూచనలు చేశారు. సీసీటీవీ కెమెరాల కంట్రోల్ రూం నందు ఈవిఎంలను పరిశీలించారు. సందర్శకుల రిజిష్టర్ నందు సంతకాలు చేశారు. వీరి వెంట రిటర్నింగ్ అధికారులు ధ్యాన చంద్ర, అదితి సింగ్, చంద్రగిరి రిటర్నింగ్ అధికారి నిషాంత్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, అదనపు ఎస్పీ ఎ.ఆర్ శ్రీనివాస రావు, జిల్లా సర్వే అధికారి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక పింఛన్లు నేరుగా డిబిటిల్లో : కలెక్టర్

2,69,684 మందికి రూ.80.25 కోట్లు పంపిణీ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

జిల్లాలో 2,69,684 మంది లబ్ధిదారులకు సుమారు రూ.80.25 కోట్లు సామాజిక భద్రత పెన్షన్లు జూన్ 1 నుండి పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. భారత ఎన్నికల సంఘం (ఈసిఐ), రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో వద్దులు, దివ్యాంగుల సంక్షేమం దష్ట్యా మే మాసానికి చెందిన జూన్ నెలలో పంపిణీ చేయాల్సిన సామాజిక పెన్షన్ నగదును ఆధార్ లింక్డ్ బ్యాంక్ అకౌంట్లు ఉన్న లబ్ధిదారులకు డిబిటి ద్వారా వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేస్తామన్నారు. సచివాలయాలకు వారు పెన్షన్ కొరకు రానవసరం లేదని సూచించారు. 1,95,865 మందికి బ్యాంక్ అకౌంట్లలో జమ అవుతుందని, మిగిలిన 73,819 మందికి సచివాలయ సిబ్బంది ఇంటివద్దకే వచ్చి అందజేస్తారని తెలిపారు.

చంద్రగిరి డిఎస్పిపై ఇసి వేటు

ప్రజాశక్తి రామచంద్రాపురం (చంద్రగిరి)



తిరుపతి జిల్లా చంద్రగిరి డిఎస్‌పి శరత్ రాజ్ కుమార్‌ను విధుల నుండి తప్పించి డీజీపీ కార్యాలయానికి రిపోర్ట్ చేయాలని ఎన్నికల సంఘం వేటు వేసింది. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ నేపథ్యంలో చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని రామిరెడ్డిపల్లి, కూచువారిపల్లి, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వద్ద జరిగిన హింసాత్మక దాడులను ముందుగా పసిగట్టి చర్యలు తీసుకోకపోవడం, 2019 సార్వత్రిక ఎన్నికలలో రామచంద్రాపురం మండలంలో ఆరు పోలింగ్ కేంద్రాలలో రీపోలింగ్ జరిగిన విషయం తెలిసినప్పటికీ..... రామచంద్రాపురం మండలంలో పోలింగ్ రోజున బందోబస్తు ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం చూపారని రామచంద్రపురం మండల టిడిపి నాయకులు ఎన్నికలకు సంఘానికి ఫిర్యాదు చేశారు. దీనికి తోడు బుధవారం డిఎస్‌పి శరత్ రాజ్ కుమార్ శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం స్ట్రాంగ్ రూమ్ వద్ద విధులు నిర్వహిస్తుండగా తన స్నేహితుడు అక్కడికి రావడంతో స్ట్రాంగ్ రూముల ఆవరణంలోకి తీసుకెళ్లడమే కాకుండా, స్ట్రాంగ్ రూమ్‌లో ఉన్న ప్రదేశానికి తీసుకెళ్లిన దశ్యాలు నిఘా నేత్రాలలో పడ్డాయి. దీంతో జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సీసీ ఫొటోజీలను పరిశీలించగా డీఎస్పీతో పాటు ఇతరులను లోనికి తీసుకెళ్లిన సంఘటనపై డీజీపీ కార్యాలయానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి నివేదిక సమర్పించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మీనా కుమార్ స్పందించి డి.ఎస్.పి శరత్ రాజ్ కుమార్‌ను వెంటనే డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేసుకోవాలని ఉత్తర్వు జారీ చేశారు. చంద్రగిరి నియోజకవర్గంలో కూచువారిపల్లి, రామిరెడ్డిపల్లి, బ్రాహ్మణ కాల్వ, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వద్ద జరిగిన హింసాత్మక ఘటనలకు సంబంధించి సిట్ బందం పోలీసుల వైఫల్యం తోనే ఈ ఘటనలు జరిగాయని ఎన్నికల సంఘానికి నివేదిక ఇచ్చింది. దీంతో చంద్రగిరి నియోజకవర్గంలో మరి కొంతమంది పోలీస్ అధికారులు, సిబ్బందిపై ఎన్నికల సంఘం త్వరలో వేటు వేయనున్నట్లు సమాచారం.

చెంగాలమ్మ సేవలో అదనపు న్యాయమూర్తి

ప్రజాశక్తి-సూళ్లూరుపేట



సూళ్లూరుపేట చెంగాలమ్మ పరమేశ్వరి అమ్మవారిని జిల్లా అదనపు న్యాయమూర్తి సరస్వతి గురువారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆమెకు సహాయ కమిషనర్, కార్య నిర్వహణ అధికారి డప్పుకుంట వెంకటేశ్వర్లు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద పండితులచే పూజలు నిర్వహించి సత్కరించారు.

అంతటా ఉత్కంఠ

కౌంటింగ్‌కు కౌంట్‌డౌన్ స్టార్ట్
ఓట్ల లెక్కింపుకు నాలుగు రోజులే
ఓటరు తీర్పు కోసం నిరీక్షణ

ప్రజాశక్తి - డక్కిలి

ఉత్కంఠగా ఎదురుచూస్తున్న ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు ఇంకా నాలుగు రోజులు మాత్రమే మిగిలి ఉంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు, శ్రేణులతో పాటు ఆసక్తి కలిగిన వివిధ వర్గాల వారంతా పోలింగ్ పూర్తయిన నాటినుంచి రోజుల వారీగా లెక్క పెట్టుకుంటూ వస్తున్నారు. కౌంటింగ్ ప్రక్రియ కోసం ఇక గంటల వారీగా ఎదురు చూసే తరుణం వచ్చింది. పోలింగ్ పూర్తయ్యాక వారం రోజుల పాటు కూడికలు, తీసివేతలతో సెగ్మెంట్లు, బూత్‌ల వారీగా లెక్కగట్టుకుంటూ గడిపిన ప్రధాన పార్టీల అభ్యర్థులు, నాయకులు, సార్వత్రిక సమరంలో చివరి ఘట్టం ఆవిష్కతం కానున్న తరుణంలో వారిలో టెన్షన్ పతాక స్థాయికి చేరుకుంది. ఈ నెల 13న పోలింగ్ ముగియగా, వచ్చే నెల 4వ తేదీన ఫలితాలు వెల్లడికానున్నాయి. కౌంటింగ్ సమయం సమీపిస్తుండడంతో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, ఇటు ప్రజల దష్టంతా ఫలితాలపైనే ఉంది. నాలుగో తేదీ ఎంత వేగంగా వస్తుందా.. ఎప్పుడెప్పుడు ఫలితాలు తెలిసిపోతాయా... అన్న ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు.

ఓటరు తీర్పుపై ఇరు పార్టీల ధీమా

వెంకటగిరి నియోజకవర్గంలో వైసిపి, టిడిపిలు ఇరువైపులా విజయంపై ధీమా వ్యక్తం చేయ దానికి ప్రధాన కారణం క్షేత్ర స్థాయిలో గెలుపు కోసం ఏ చిన్న అవకాశాన్నీ వదులుకోకుండా ఆయా పార్టీల క్యాడర్లు పనిచేయడమే. నియోజకవర్గంలోని రాపూరు, కలువాయి, సైదాపురం, డక్కిలి, బాలాయపల్లి, వెంకటగిరి రూరల్ మండలాల్లో సమానంగా తాయిలాలు పంపిణీ చేయడం, ఆయ పార్టీల క్యాడర్ పోటా పోటీగా ఓటర్లను భారీ స్థాయిలో పోలింగ్ కేంద్రాలకు తరలించడం , నియోజకవర్గంలో 80.87 శాతం పోలింగ్ నమోదు కావడం, ఇరు పక్షాల లెక్కలు కొంచెం అటుఇటుగా వచ్చి ఉండొచ్చని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. వైసీపీ లేదా కూటమి గెలిచినా స్వల్ప ఆధిక్యమే రావొచ్చన్నది వారి అంచనా. ప్రభుత్వంపై ఉద్యోగుల వ్యతిరేకత, నిరుద్యోగ యువత ఇతర రాష్ట్రాల నుంచే కాకుండా విదేశాల నుంచి వచ్చి అధికార పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేశారని, మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలు మహిళలను విపరీతంగా ఆకట్టుకోవడంతో మహిళలు రాత్రి 10 గంటల వరకు క్యూలైన్లలో వేచి ఉండి ఓటు వేయడం టిడిపికి అనుకూలమనేందుకు సంకేతం అనేది టిడిపి వాదన. బిజెపి, జనసేన ఓటు బ్యాంకు తమ పార్టీ విజయానికి సోపానాలయ్యాయని టిడిపి ధీమా వ్యక్తం చేస్తుంది. ఇంక రూ.25వేల కన్నా తక్కువ వేతనం కలిగిన ప్రభుత్వ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింప చేస్తామని మేనిఫెస్టోలో పెట్టడంతో ఆ వర్గాల నుంచి తమకు సానుకూలత ఉందని , ఉద్యోగులు గంపగుత్తు టిడిపికే ఓట్లు వేయలేదని వైసీపీ నేతలు చెబుతున్నారు. ఇంకా ఇతర రాష్ట్రాలతో పాటు విదేశాల నుంచి వచ్చిన యువత కేవలం టిడిపికే ఓటేయలేదని తమ పార్టీ అభిమానులు ఉన్నారనేది వైసిపి వాదన. మహిళల పేరుతోనే అన్ని సంక్షేమ పథకాలు డి బీ టీ ద్వారా అందించడంతో సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం పట్ల వారు సానుకూలంగా ఉన్నారని, మళ్లీ వైఎస్ఆర్సిపి ప్రభుత్వంకే పట్టం కట్టాలనే మహిళలు బారులు తీరి ఓట్లు వేశారని వైసీపీ నాయకులు ధీ మా వ్యక్తం చేస్తున్నారు. టిడిపి అభ్యర్థి కురుగొండ్ల రామకష్ణ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో కమిషన్ల కోసం రాపూరు వద్ద రైల్వే లైన్ పనులను అడ్డగింత, నీరు చెట్టు పనుల్లో అవినీతి ఆరోపణలు టిడిపికి మైనస్ కాగా, వైసిపి అభ్యర్థి నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెంకటగిరి మేలుకొలుపు పేరుతో వెంకటగిరి మున్సిపాలిటీలో గడపగడపకు తిరగడం, ఇన్చార్జిగా ఉన్న ఏడాది కాలంలోనే వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగ గుర్తింపు తీసుకురావడం , ఆల్తూరుపాడు రిజర్వాయర్ పనుల్లో కదలిక, జిజిఎంపీ ద్వారా ప్రతి సచివాలయం కు రూ 50 లక్షలు మంజూరు చేయించడం వంటి పనులు వైసీపీకి అనుకూలమని ఆ పార్టీ నేతలు ధీమాగా ఉన్నారు. దీన్నిబట్టి రెండు పక్షాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో ప్రధాన పార్టీ అభ్యర్థులు ఎవరికి వారే సొంత సర్వేలు చేయించుకుని గెలుస్తున్నామని క్యాడర్‌కు సంకేతాలు ఇచ్చేశారు. ఇక రోజుకో సంస్థ పేరుతో సోషల్ మీడియాలో వెలుస్తున్న సర్వేల్లో ఒకసారి వైసీపీ విజయం సాధిస్తుందని, మరో సర్వే సంస్థ వెంకటగిరి పీఠం టిడిపి దేనని స్పష్టం చేస్తూ గందరగోళం సష్టిస్తున్నాయి. అయితే ఇరు పార్టీల అభ్యర్థులు గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తుండడంతో ఆయా పార్టీల ద్వితీయ శ్రేణి నాయకులు పోటా పోటీగా బెట్టింగులు పెడుతున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.





నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి



కురుగొండ్ల రామకృష్ణ

మెనూ ప్రకారమే మధ్యాహ్న భోజనం వడ్డించాలి: ఎంఈవో



ప్రజాశక్తి-నాయుడుపేట: పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారంగానే మధ్యాహ్న భోజనం వడ్డించాలని ఎంఈవో మునిరత్నం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ బాయ్స్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్‌లు సీహెచ్ సరిత, శేఖర్, రిసోర్స్ పర్సన్‌గా రజిని, బాబు, రియాజ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించే మధ్యాహ్నం భోజనంలో అమలుపరిచే మెనూలోని సోమవారం నుండి శనివారం వరకు తయారు చేసే మెనూ నందు ఉపయోగించే పదార్థాలు, వండే విధానమును విపులంగా వివరించారు. మెనూ ప్రకారము విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందజేయడం వల్ల వారికి మంచి పౌష్టికాహారం అందుతుందని తెలిపారు. విద్యార్థులకు ఈ విధముగా పౌష్టికాహారం అందించడం వలన విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఎంతో అభివృద్ధి చెందుతారని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు ఆహారం కచ్చితంగా అందించాలని మధ్యాహ్నం భోజనం నిర్వాహకులకు ఆయన స్పష్టంగా తెలిపారు.

పుత్తూరు టౌన్: పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్నం భోజనం అందించాలని పుత్తూరు మండల విద్యాశాఖ అధికారి తిరుమల రాజు పేర్కొన్నారు. పుత్తూరు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఎగువ కనకంపాలెంలో ప్రభుత్వపాఠశాలల్లో వంట చేసే సిబ్బందికి ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బాలసుబ్రమణ్యం, ఉపాధ్యాయులు హరనాథ్, రఘు, సిఆర్ఎంటిలు పాల్గొన్నారు.


పరామర్శ



నివాళులర్పిస్తున్న రామ్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి-డక్కిలి: డక్కిలికి చెందిన పెంచలకోన మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు చెలికం భాస్కర్ రెడ్డి ఇటీవల మృతి చెందారు. గురువారం జరిగిన ఆయన ఉత్తరక్రియలు వెంకటగిరి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి పాల్గొని భాస్కర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంతకు ముందు వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటో వార్డుకు చెందిన వైసీపీ నాయకులు మేకల శ్రీనివాసులు సోదరుడు రమణయ్య మృతి చెందడంతో గురువారం జరిగిన ఉత్తరక్రియలో నేదురుమల్లి పాల్గొని బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు.


మండలానికి చేరిన విద్యాకానుక కిట్లు



ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: ప్రభుత్వం అందజేస్తున్న విద్యా కానుక కిట్లు గురువారం మండలానికి చేరినట్లు అధికారులు తెలిపారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి విద్యార్థులకు 805కిట్లు, ఐదవ తరగతి నుంచి 8వ తరగతి విద్యార్థులకు 607ఇట్లు, తొమ్మిదవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు 381కిట్లు అందినట్లు అధికారులు వివరించారు. మండలానికి చేరుకున్న మొత్తం కిట్లు 2612కాగా ఈ కిట్లను మండల విద్యాశాఖ అధికారులు రవీంద్రనాథ్ ములుసుబ్రమణ్యం ఆధ్వర్యంలో భద్రపరచారు. ఈ కిట్లను పాఠశాలలు పున:ప్రారంభించిన రోజు ఆయా పాఠశాలకు ఇవ్వనున్నట్లు ఎమ్మార్సీ సిబ్బంది తెలిపారు.

మాతాశిశు మరణాల

నివారణే లక్ష్యం: శ్రీనివాసరావు



ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: మాతా శిశు మరణాల నివారణే లక్ష్యంగా పనిచేయాలని టాస్కోర్స్ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు నేతృత్వంలో జిల్లా గణాంక అధికారి నాగేంద్ర కుమార్, డిపిహెచ్ఎన్ఆ ఇన్‌ఛార్జ్ బేబీ రాణి, డిపిఓ ప్రకాష్‌లు అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. పిల్లలు, గర్భవతులు, బాలింతలు రక్తహీనతతో మరణించరాదని, వారికి తగిన వైద్య సదుపాయాలు కల్పించి రక్తహీనత లేకుండా చూడాలన్నారు. ప్రతి ఒక కాన్పు హాస్పిటల్లోనే జరపాలని తెలిపారు. అలాగే బుచ్చినాయుడుకండ్రిగ గ్రామంలోని గర్భవతులను యుక్తవయసు పిల్లలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి తక్కువగా ఉన్నవారికి తగిన సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దివాకర్, సూపర్వైజర్లు, ఏఎన్ఎమ్‌లు, ఆశాలు పాల్గొన్నారు.

సమ్మర్ క్యాంపునకు విశేష స్పందన



ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: నారాయణవనం మండల కేంద్రంలోని గ్రంథాలయంలో విద్యార్థులకు సమ్మర్ క్యాంపు నిర్వహిస్తున్నారు. విద్యార్థులను నుంచి విశేష స్పందన లభిస్తోందని గ్రంథాలయ అధికారి జీవన్ తెలిపారు. జూన్ 6వ తేదీ వరకూ ఈ క్యాంపు కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కౌంటింగ్‌కు పటిష్ట బందోబస్తు: ఎస్పీ



ప్రజాశక్తి-తిరుపతి సిటీ: రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్త రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించి ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లాలో అమలవుతున్న భద్రతా ఏర్పాట్ల గురించి సమీక్ష చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశానికి స్థానిక కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కౌంటింగ్ రోజు గానీ, ఆ తర్వాత రోజులలో గానీ జిల్లాలో ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక మేరకు పక్కాగా కఠిన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. 135 సమస్యాత్మక గ్రామాలలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం సాయుధ పోలీసులతో పోలీసు పికెట్లను ఏర్పాటు చేసి, కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ, బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసులకు సహాయకరంగా 250మంది పోలీసులతో అత్యవసర విభాగం ఏర్పాటు, జిల్లాలో ఎక్కడ ఏమి జరిగినా నిమిషాలలో చేరుకునే విధంగా భద్రతా చర్యలు, పోలింగ్ ప్రక్రియకు ఎవరైనా ఆటంకం కలిగించాలని ప్రయత్నిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదన్నారు. అట్టి వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కౌంటింగ్ కేంద్రం శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాలకు రెండు కిలోమీటర్ల పరిధి మేర నో ఫ్లయింగ్ జోన్‌గా ప్రకటిస్తూ ఉత్తర్వులు. ఎవరైనా అతిక్రమిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ఎస్పీ డీజీపీకి తమ కార్యాచరణను వివరించారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎస్పీ సరిత, అదనపు ఎస్పీలు వెంకట్రావు, విమల కుమారి, జిల్లాలోని డిఎస్పీలు పాల్గొన్నారు.

'కౌటిల్య'లో సదస్సు

- విద్యార్థులను ఉద్దేశించి వైస్ ఛాన్సలర్ సందేశం



ప్రజాశక్తి-తిరుపతి టౌన్: తిరుపతి ఎంఆర్ పల్లి సర్కిల్ వద్దనున్న "కౌటిల్య ఇన్స్టిట్యూషన్" సంస్థకి చెందిన 20మందికి పైగా విద్యార్థులకు ఈ మే నెలలో విడుదల చేసిన తుది ఫలితాలలో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని అత్యంత ప్రతిష్టాత్మక కాలేజీలు అయిన ఐఐఎం (ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ మేనేజ్ మెంట్)లలో, టాప్ బిజినెస్ స్కూల్స్‌లోఎంబీఏ అడ్మిషన్ సాధించారు. వీటిలో దేశంలోనే ప్రతిష్టాత్మమైన ఐఐఎం బెంగళూరు, లక్నో, కోజికోడ్, షిల్లాంగ్, ఫ్యాకల్టీ మేనేజ్ మెంట్ స్టడీస్ (ఢిల్లీ యూనివర్సిటీ), ఇండియన్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఫారిన్ ట్రేడ్ (న్యూ ఢిల్లీ) కాలేజీలు, టాప్ బిజినెస్ స్కూల్స్ వున్నాయి. ఈ విద్యార్థులంతా తిరుపతి డిగ్రీ కాలేజీలు ఎస్వీయూ క్యాంపస్ ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన వారు. ఈ సందర్భంగా కౌటిల్య' లో 'అఛీవర్స్ మీట్' అనే కార్యక్రమం జరిగింది. దీనికి ముఖ్య అతిధిగా తిరుపతి ఎస్వీయూ వైస్ ఛాన్సలర్ డాక్టర్ వి.శ్రీకాంత్ రెడ్డి ముఖ్య అతిధిగా, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆర్.వి.ఎస్.సత్యనారాయణ ప్రత్యేక అతిధిగా హాజరయ్యారు. దీనిలో కౌటిల్య డైరెక్టర్ శ్రీధర్, బోధనా సిబ్బంది ఎన్.హరి, ఎన్.ఎస్.రెడ్డి, తదితరులు హాజరయ్యారు. ఈ ఐ.ఐ.ఎం అడ్మిషన్స్ సాధించిన విద్యార్థులను వారి తల్లి తండ్రులను వైస్ ఛాన్సలర్, ప్రిన్సిపాల్ సన్మానించారు. ఈ విజయం సాధించిన విద్యార్థులు, తల్లి తండ్రులు వారి విజయానికి కారణమైన కౌటిల్య సంస్థ డైరెక్టర్ శ్రీధర్, ఇతర ఫ్యాకల్టీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఐ.ఐ.ఎం అడ్మిషన్స్‌కు సంభందించి ఉచిత గైడెన్స్ కావాల్సిన వాళ్ళు తిరుపతి కౌటిల్య సంస్థను 9698123456కి ఫోన్ చేసి సంప్రదించవచ్చని తెలిపారు.

ఆర్‌డీఎస్ఎస్ పనులు వేగవంతం చేయండి

- రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశం



ప్రజాశక్తి-తిరుపతి సిటీ : ఎపిఎస్పీడీసీఎల్ పరిధిలో విద్యుత్ పంపిణీ పునర్వ్యవస్థీకరణ(ఆర్‌డిఎస్ఎస్) పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎపిఎస్పీడీసీఎల్ అధికారులను రాష్ట్ర ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశించారు. తిరుపతిలోని ఎపిఎస్పీ డీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం ఆయన అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయన ఆర్‌డిఎస్ఎస్ పథకంలో భాగంగా ఫీడర్లను వేరు చేయడం, అధిక లోడ్ ఫీడర్లను తగ్గించేందుకు ఆదనపు లైన్లను ఏర్పాటు చేయడం, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు తదితర పనులపై సమీక్షించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగదారులకు మరింత మెరుగైన విద్యుత్తును సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డైరెక్టర్ ప్రాజెక్ట్స్ శివప్రసాద్ రెడ్డి, డైరెక్టర్ (ఫైనాన్స్) (ఎఫ్ఎసి) లక్ష్మీనరసయ్య, ఫైనాన్స్ కన్సల్టెంట్ వి.ఎన్. బాబు, చీఫ్ జనరల్ మేనేజర్లు డి.వరకుమార్, అయూబ్ ఖాన్, డివి చలపతి, గురవయ్య, రమణాదేవి, కెఆర్ఎస్ ధర్మ జ్ఞాని, పీహెచ్ జానకిరామ్, కె ఆదిశేషయ్య, ఓఎస్డి ఎన్. శ్రీనివాసులు పాల్గొన్నారు.


ఉపాధి సిబ్బందిపై వేటు..

- నలుగురిని సస్పెన్షన్ చేసిన పీడీ

ప్రజాశక్తి-ఓజిలి: పేదలు చమటోచిన రెక్కల కష్టాన్ని గెద్దల్లా తన్నుకుపోతున్న ఉపాధి హామీ సిబ్బందిపై ఎట్ట కేలకు చర్యలు తీసుకున్నారు. ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడిన పలువురిని సస్పెన్షన్ చేస్తూ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని ఆరిమేనిపాడు గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు దుర్వినియోగంకు గురవుతున్నాయని సమాచారం మేరకు డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ బుధవారం విచారణ చేపట్టారు. 2002 సంవత్సరానికి సంబంధించిన 139 మంది రైతులకు చెల్లించాల్సిన నగదును పంచాయతీ అకౌంట్లో పక్కదోగా మళ్లించి లబ్ధి పొందాలని ఆశించిన టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెన్షన్ చేస్తూ మరికొందరికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

ముసలోడినని గుడికి రావొద్దన్నాడు..

- నా ఈ శేష జీవితంలో దేవుడిని చూడకూడదా?: రఘునాథ ఆచారి



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ఉపాధ్యాయుడిగా ఉన్నన్నాళ్ళు విద్యార్థులకు మంచి బోధన అందించి భావి భారత పౌరులుగా తీర్చిదిద్దిన ఆ విశ్రాంత ఉపాధ్యాయుడిని తన శేషజీవితంలో భగవంతున్ని దర్శించు కోవడానికి అష్ట కష్టాలు పడేలా నగిరి మండలంలోని టిటిడికి చెందిన బుగ్గ ఆలయం పూజారి కుప్పయ్య, అటెండర్ హరి చేస్తున్న చేష్టలు చూసి విసిగిపోయిన ఆ విశ్రాంత ఉద్యోగి తన గోడును మీడియాకు చెప్పుకున్నాడు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో విశ్రాంత ఉపాధ్యాయుడు పి.రఘునాథ ఆచారి నగిరి బుగ్గ ఆలయంలో జరుగుతున్న అన్యాయాన్ని మీడియాకు వివరించారు. ముసలోడివి నువ్వు గుడికి రావద్దు అంటూ పరుష పదజాలంతో దూషించి అతని వృద్ధాప్యాన్ని హేళన చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. బుగ్గ ఆలయంలో జరుగుతున్న తంతునంత టీటీడీ ఉన్నతాధికారులకు చెప్పాలని ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయిందన్నారు. బుగ్గ ఆలయంలో పనిచేసే అర్చకుడు కుప్పయ్య కాలు విరిగి ఇంటిలో ఉన్న సమయంలో ఎలాంటి మెడికల్ లీవులు పెట్టకుండానే ఉద్యోగి నమోదు పుస్తకం ఇంటికి తెప్పించుకొని సంతకాలు చేసి జీతాలు తీసుకున్నారని ఆరోపించారు. ఆలయానికి వచ్చిన భక్తుని దగ్గర రూ.50 వేలు తీసుకుని ఎటువంటి రసీదు ఇవ్వలేదన్నారు. ఆలయం మూసే సమయానికన్నా ముందుగానే మూసేసి వెళ్లిపోవడాన్ని ప్రశ్నించిన తనపై దురుసుగా ప్రవర్తించి అవమానపరచాడన్నారు. తన శేష జీవితంలో దేవుని దర్శనం చేసుకోవడం తప్పా అని టిటిడి ఉన్నతాధికారులను ప్రశ్నించారు. ధర్మాన్ని కాపాడండి ఆ ధర్మమే మిమ్మల్ని కాపాడుతుందని చెబుతున్న టీటీడీ బుగ్గ ఆలయంలో జరుగుతున్న అరాచకాలపై సమగ్ర విచారణ చేయించి బుగ్గ ఆలయాన్ని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. గత ఏడాది జూన్ మాసం నుంచి ఈ ఏడాది ఏప్రిల్ చివరి వరకు టీటీడీ ఈవో, జేఈవోను కలవాలని ప్రయత్నించిన అనుమతి ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

నెలాఖరు వరకూ వేరుశనగ వేయొచ్చు: నాగార్జునసాగర్

ప్రజాశక్తి-వెంకటగిరి రూరల్: వెంకటగిరి మండలంలోని యాతులూరు గ్రామంలో వేరుశనగ పంటను వెంకటగిరి సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్.నాగార్జునసాగర్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ సాగునీరు తక్కువ మోతాదులో సాగు చేసుకునే పంట వేరుశనగ పంట ఇందులో రకాలు ట్యాగ్ 24, టిసిజిఎస్ 1694 అధిక దిగుబడి ఇచ్చి రైతులకు లాభాలు చేకూర్చుతాయని అన్నారు. ఈ వేరుశనగ పంటను జూన్ నెల ఆఖరి వరకు వేసుకోవచ్చని సూచించారు. సాగునీరు లేనందువలన మూడు మండలాల్లో వరి పంటను వేయడం లేదని, తక్కువ ఖర్చుతో నీటి ఎద్దడిని నివారించుటకు అనుకూలమైన వేరుశనగ పంటలు అందువలన రైతులు 150ఎకరాలు సాగు చేస్తున్నారని తెలిపారు. ఈ వేరుశనగ సమగ్ర యాజమాన్య పద్ధతిలో వ్యవసాయం చేస్తే అధిక దిగుబడి, అధిక ఆదాయం. ప్రస్తుతం వేరుశనగ ఉడ దశలో ఉందని, ఈ దశలో ఎకరానికి 200కిలోలు జిప్సం, 20కిలోలు జింక్ సల్ఫేట్, ఒక లీడరుకు ఒక గ్రామం చొప్పున బోర్న్ కలుపుకొని పిచికారి చేస్తే అధిక దిగుబడి వస్తుంది అన్నారు. సస్యరక్షణలో భాగంగా వేరుశనగలో పచ్చ పురుగు, పొగాకు లద్ది పురుగు ఆశిస్తాయని వాటి నివారణకు నవాత్ యురాన్ ఎకరానికి 200మిల్లీ లీటర్లు, లేదా హిమమొక్టిన్ బెంజ్ యూట్ పిచికారి చేసుకోవాలని, అధిక ఉష్ణోగ్రత వలన ఆకు నల్లిఆశించే అవకాశం ఉందని దీనికి ప్రొపక్ జయిట్ ఒక ఎకరానికి ఒక లీటర్ లో 200గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకు తెలిపారు. కార్యక్రమంలో యాతనూరు గ్రామం రైతులు ఏవో సుజాత, ఆర్‌బికే సిబ్బంది పాల్గొన్నారు.

హోటల్ మేనేజ్మెంట్ కోర్సులకు దరఖాస్తులు

ప్రజాశక్తి- తిరుపతి (మంగళం): స్టేట్ ఇన్స్ స్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్మెంట్ క్యాటరింగ్ టెక్నాలజీ అండ్ అప్లైడ్ న్యూట్రీషియన్ (షిమ్)లో మూడు సంవత్సరాల బీఎస్సీ (హెచ్, హెచ్ ఏ), ఒకటిన్నర సంవత్సరాల క్రాఫ్ట్ కోర్స్, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్లో చేరడానికి ఔత్సాహిక విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని షిమ్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.రమణ ప్రసాద్ తెలిపారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో కోర్సులకు సంబంధించి ఉపయోగాలు, ఉద్యోగ అవకాశాల గురించి ఆయన మాట్లాడారు. క్రాఫ్ట్ కోర్సు ద్వారా స్వల్ప కాలంలో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం మెండుగా ఉందన్నారు. క్రాఫ్ట్ కోర్సు, సర్టిఫికెట్ కోర్స్ ఇన్ ఫుడ్ అండ్ బేవరేజ్ సర్వీస్ కోర్సులకు సంబంధించి పదవ తరగతి పాస్ అయి డిగ్రీ పాసు కాకపోయినా వారు కూడా అర్హులన్నారు. బీఎస్సీ (హెచ్, హెచ్ఏ) ఇంటర్‌తో పాటు ఎన్‌సిహెచ్ ఎంసిటి జేఈఈ ఆల్ ఇండియా ర్యాంకు కలిగి వయసుతో సంబంధం ఈ కోర్సులో చేరే అవకాశం ఉందన్నారు. హోటల్ మేనేజ్మెంట్ కోర్సుల ద్వారా స్వల్ప కాలంలో ఉద్యోగ అవకాశాలు పొందుతారన్నారు. బాల బాలికలకు వేరువేరుగా హాస్టల్ సదుపాయం కూడా అందుబాటులో ఉందన్నారు. కోర్సులలో చేరే వారి కోసం ప్రత్యేకంగా యోగ, ఇండోర్ గేమ్స్, తదితర క్రీడలను కూడా వినియోగించుకోవడానికి ఏర్పాట్లు చేశామన్నారు. ఔత్సాహికులు జూన్ 21వ తేదీ దరఖాస్తులకు ఆఖరి అవకాశమన్నారు. కోర్సులలో చేరదలచిన వారు 9701343846, 9700440604 నంబర్లను సంప్రదించాలని కోరారు. సమావేశంలో ఇన్‌ఛార్జ్ అడ్మిషన్స్ కె.శివరామకృష్ణ, పరిపాలన అధికారి భార్గవి, ఫుడ్ ప్రొడక్షన్ ఫ్యాకల్టీ శివరామకృష్ణ చౌదరి, ఫ్రంట్ ఆఫీస్ ఫ్యాకల్టీ సునీత తదితరులు పాల్గొన్నారు.

కోరిన వారందరికీ ఉపాధి పనులు

- డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్



ప్రజాశక్తి-తిరుపతిడెస్క్: కోరిన ప్రతి కూలీకి ఉపాధి పనులు కల్పించాలని డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ అన్నారు. గురువారం ఏర్పేడు మండలంలోని పల్లం పంచాయతీలో జరుగుతున్న పెర్కులేషన్ పాండ్ పూడిక తీత పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడుతూ ఈ వేసవిలో ఎండలు తీవ్రమౌతున్నందువలన ఉదయం 6గంటలకల్లా పని మొదలుపెట్టి కొలతలు ప్రకారం పనిచేసి 10గంటలకల్లా పని విడిచి పెట్టాలని సూచించారు. అదేవిధంగా పని వద్ద తాగునీరు, నీడ ఏర్పాటు చేసి ఆయా గ్రామాలలో ఏఎన్ఎంల సహకారంతో ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స పెట్టే లాంటివి పని వద్ద ఏర్పాటు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. రైతుల బోర్లు, బావులలో నీరు పుష్కలంగా ఉండుటకు రైతుల పొలాలలో పారం పాండ్లు తవ్వి వర్షపు నీటిని ఒడిసిబట్టి భూగర్భ జలాలను పెంపొందించాలని సూచించారు.

అధికారులతో రివ్యూ..

ఫీల్డ్ అసిస్టెంట్లతో మండల స్థాయిలో రివ్యూ మీటింగ్‌లో మాట్లాడుతూ గురువారం మండలం మొత్తం మీద 1800కూలీలు మాత్రమే పనిచేస్తున్నారని, వచ్చే సోమవారానికి 3700మంది కూలీలను పనిలో పెట్టాలని ఆదేశించారు.

శాంతికి భంగం కలిగిచొద్దు

- కౌంటింగ్ రోజున అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు
- పోలీసుల హెచ్చరిక



రామచంద్రపురంలో

ప్రజాశక్తి-బుచ్చినాయుడుకండ్రిగ: సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ రోజున అల్లర్లు సృష్టించి శాంతికి భంగం కలిగిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని ఎస్ఐ వెంకటనరసింహ హెచ్చరించారు.య గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 1వ తేదీన ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు వచ్చిన తర్వాత గానీ, కౌంటింగ్ తర్వాత గానీ ఏ పార్టీకి చెందినవారు హింసకు పాల్పడి ప్రజల శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠినమైన కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామన్నారు. బాణాసంచా, ఊరేగింపులు పూర్తి నిషేదించినట్లు పేర్కొన్నారు.

అల్లర్లకు పాల్పిడితే చర్యలు తప్పవు..

ప్రజాశక్తి-తిరుపతిడెస్క్: అల్లర్లకు పాల్పడి గ్రామాల్లో శాంతికి భంగం కలిగిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని యర్రావారిపాళ్యం ఎస్ఐ ఈశ్వరయ్య పేర్కొన్నారు. ఆయా రాజకీయ పార్టీలు కవ్వింపు చర్యలకు పాల్పడకూడదని స్పష్టం చేశారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు: ఎస్ఐ

ప్రజాశక్తి-రామచంద్రపురం: సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపు సందర్భంగా ఎన్నికల నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ చిరంజీవి అన్నారు. గురువారం రామచంద్రాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని రావిళ్ళవారిపల్లి, సొరకాయలపాళ్యం, మహంతువారిపల్లి, వెంకట్రామాపురం గ్రామాలలో ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో నాకాబందీలు, ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలు సందర్భంగా ఎలాంటి హింసాత్మక దాడులు, అవాంఛనీయ ఘటనలకు ఎవరైనా పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతులు లేకుండా గ్రామాల్లో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, సభలు నిర్వహించరాదని పేర్కొన్నారు. వాట్సప్ గ్రూపుల్లో ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు, హింసాత్మక దాడులను ప్రేరేపించేలా సందేశాలు పెడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, సిబ్బంది పాల్గొన్నారు.

విజయోత్సవ సంబరాలకు అనుమతులు లేవు: సిఐ

ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: ఎన్నికల ఫలితాల అనంతరం గెలుపొందిన అభ్యర్థులు, సంబంధిత పార్టీ శ్రేణుల విజయోత్సవ సంబరాలు జరపడానికి అనుమతులు లేవని పుత్తూరు రూరల్ సిఐ భాస్కర్ నాయక్ స్పష్టం చేశారు. గురువారం నారాయణవనం ఎస్ఐ లక్ష్మీనారాయణతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ 4న మంగళవారం అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల లెక్కింపు ఉంటుందన్నారు. ఓట్ల లెక్కింపు నేపథ్యంలో సర్కిల్ పరిధిలో నారాయణవనం, కేవీబీ పురం, పిచ్చాటూరు, వడమాలపేట మండలాల గ్రామాలు ప్రశాంతంగా ఉండాలన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ యాక్ట్‌తో పాటు 144సెక్షన్, పోలీస్ యాక్ట్ 30 అమలులో ఉన్న కారణంతో సభలు, సమావేశాలు, విజయోత్సవ ర్యాలీలు ఎక్కడ నిర్వహించకూడదని ఆయన హెచ్చరించారు. గ్రామాలలో, వీధుల్లో, కూడళ్లలో గుంపులుగా ఉండి చర్చించకూడని అన్నారు.

నేడు సైన్స్ సెంటర్లో పర్యావరణ దినోత్సవం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 31నుంచి 5వ తేదీ వరకు తిరుపతిలోని రీజనల్ సైన్స్ సెంటర్లో ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ కార్యాలయం సహకారంతో విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కార్యక్రమాలు, క్విజ్ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 31న ఎన్విరాన్మెంట్ సైన్స్ క్విజ్ పోటీ, 1న బృందాలవారీగా ఎన్విరాన్మెంట్ సైన్స్ పోటీలు, జూన్ రెండున భూ పునరుద్ధరణ, ఎడారికరణ, కరువు తట్టుకునే శక్తి అంశాలపై పెయింటింగ్ పోటీలు, 3న పర్యావరణానికి జీవనశైలి (లైఫ్) ఉద్యమం, జూన్ 5న ముగింపు సందర్భంగా పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందిస్తామన్నారు. ఎల్కేజీ నుంచి పదవ తరగతి చదివే విద్యార్థులు ఈ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించే పోటీలలో పాల్గొని ఉత్తేజితులు అవ్వాలని కోరారు.

పాకాల పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన ట్రైనీ ఎస్పీ

ప్రజాశక్తి-తిరుపతిడెస్క్: పాకాల పోలీస్‌స్టేషన్‌ను తిరుపతి జిల్లా ట్రైనీ ఎస్పీ పటేల్ దేవరాజ్ మనీష్ గురువారం సందర్శించారు. ఎన్నికల అనంతరం పాకాల మండలంలో పరిస్థితుల గురించి పాకాల సీఐ రాజగోపాల్‌ని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కౌంటింగ్ జూన్ 4వ తేదీ రోజున మండలంలోని సమస్యాత్మక ప్రాంతాలలో ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి బందోబస్తును ఏర్పాటు చేయాలని తెలిపారు. పోలీస్‌స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు.

అక్రమ నిర్మాణాలు స్వచ్ఛందంగా తొలగించాలి: కమిషనర్



ప్రజాశక్తి-పుత్తూరు టౌన్: పుత్తూరు పురపాలక సంఘం సుందరీకరణలో భాగంగా ట్రాఫిక్ నిబంధన మేరకు మురికి కాలువలపై అక్రమ నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించాలని మున్సిపల్ కమిషనర్ కేఎల్ఎంఎన్ రెడ్డి తెలిపారు. పట్టణంలోని కార్వేటినగరం రోడ్డు వద్ద మురికి నీరు, వర్షపు నీరు పోవడానికి వీలుగా ఉన్న పాతకాల్వపై ఇంటి, దుకాణ నిర్మాణదారులు పూర్తిగా నిర్మాణం చేయటం వల్ల మురికి నీటి కాలువ పూర్తిగా పూడిపోయి వర్షపు నీరు, మురికి నీరు ఎక్కడికి అక్కడ నిలిచి ప్రజలకు ఇబ్బందిగా మారిందని తెలిపారు. అలాగే శివాలయం నుంచి వన్ వే ఏర్పాటు చేయడానికి పోలీసుల సహకారంతో రోడ్డుకి ఇరువైపులా ఆక్రమించిన పూలదకాణలను మరో రెండు రోజుల్లో స్వచ్ఛందంగా తొలగించాలని, అలాగే ఆటో డ్రైవర్లు రోడ్డుపై ఏర్పాటుచేసిన ఆటో స్టాండ్ తొలగించాలని సూచించారు. పట్టణంలో భవిష్యత్తులో చేపట్టబోయే నిర్మాణాలు, రోడ్డు నిర్మాణ పనులకు ఆటంకం కలిగించే విధంగా కాల్వలు ఆక్రమించి భవన నిర్మాణాలు చేపడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమమైన నిర్మాణాలను, కాలువలను ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగించాలన్నారు. ట్రాఫిక్ సమస్య క్రమబద్ధీకరణకు డీఎస్పీ, సిఐ సహకారంతో చేపట్టనున్నట్లు తెలిపారు.

తూకాల్లో మోసం చేస్తే చర్యలు



ప్రజాశక్తి - గూడూరు టౌన్

తూకం, కొలతల్లో మోసాలు జరిగితే శాఖపరంగా వ్యాపారస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని లీగల్ మెట్రాలజీ శాఖ ఇన్‌స్పెక్టర్ భరత్ కుమార్ తెలిపారు. గూడూరు పట్టణంలోని రైతు బజార్లో లీగల్ మెట్రాలజీ శాఖ అధికారులు రైతులకు , వినియోగదారులకు అవగాహన కల్పించారు . రైతు బజార్లో వ్యాపారాలు చేస్తున్న దుకాణాలను పరిశీలించి వారు వినియోగిస్తున్న ఎలక్ట్రానిక్ కాటాలు , తూకం రాళ్ళను పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎలక్ట్రానిక్ కాటాలను తూనికలు కొలతల విభాగం అధికారులకు చూపి రెన్యువల్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి వ్యాపారస్తులు వినియోగించే తూకం రాళ్ళను అధికారులకు చూపి వారి పరిశీలన అనంతరం ఆమోదం తీసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తిరుపతి సిటీ: సాయి నగర్ పంచాయతీలోని ఓ ప్రైవేటు పాఠశాల సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం వెలుగు చూసింది. పోలీసుల కథ మేరకు.. 50-55 సంవత్సరాల మధ్య వయసు ఉన్న వ్యక్తి మృతి చెంది ఉండడానికి స్థానికులు కనుగొని పోలీసులు సమా చారం అందించారు. పోలీసుల ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరి శీలించారు. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని తిరుపతి రుయా మార్చురీకి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే రూరల్ పోలీసులను సంప్రదించాలని కోరారు.

వివాహిత మృతి

ప్రజాశక్తి-వరదయ్యపాలెం: అనుమానస్పద స్థితిలో వివాహిత మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. వరదయ్యపాలెం గ్రామానికి చెందిన ఫాసిల్‌కు నెల్లూరుకు చెందిన సుమియాకు గత నాలుగు సంవత్సరాల క్రితం పెద్దలు సమక్షంలో వివాహం చేశారు. ఇదిలా ఉండగా కొంతకాలం వాళ్ల కాపురం సజావుగాని సాగింది. ఇంతలో సుమియా చెల్లెలతో ఫాసిల్ అక్రమ సంబంధ పెట్టుకున్నాడు. ఈ క్రమంలో కుటుంబలో కలహాలు ఏర్పడ్డాయి. నువ్వు చనిపోతే నీ చెల్లెలు నీ పెళ్లి చేసుకుంటానని మానసికంగా కొట్టి హింసించేవాడని స్థానికులు తెలిపారు. పై విషయంపై అనేకసార్లు కుటుంబ పెద్దలు నచ్చజెప్పే ప్రయత్నం చేసిన వినకపోగా తీవ్రంగా హింసించడం మొదలుపెట్టాడని కుటుంబీకులు తెలిపారు. ఈ క్రమంలో గురువారం ఈ విషయంపై కొంత ఘర్షణ జరిగిందని కొంత సమయానికే సూమియా స్పృహ తప్పి పడిపోగా హుటాహుటిన స్థానికంగా ఉన్న ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం తీసుకొనివెల్లగా పరిస్థితి విషమంగా ఉన్నందున పెద్ద ఆసుపత్రికి తీసుకొని వెళ్ళాలని సూచించారు. అయినా వినకుండా భర్త తిరిగి ఇంటికి తీసుకుని వెళ్లపోవడు. చుట్టుపక్కల వాళ్ళు ఆగ్రహించి ఆమెను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికి మృతి చెంది నట్లు వైద్యులు నిర్ధారించారు మృతురాలికి రెండు సంవ త్సరాల పాప, తొమ్మిది నెలల చిన్నారి ఉన్నట్లు స్థానికులు తెలిపారు. తమ బిడ్డను అన్యాయంగా పొట్టన పెట్టుకు న్నాడని సూమియా కుటుంబీకులు ఫాజిల్‌ను తీవ్రంగా కొట్టడంతో పాటు తనపై కేసు నమోదు చేసి తమ బిడ్డ మరణానికి న్యాయం చేయవలసిందిగా కోరారు.

గుర్తు తెలీని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-తిరుపతిడెస్క్: ఏర్పేడులోని కోబాక రోడ్డు నందు నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి కింద గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి చెందాడు.